# కేసీఆర్ హయాంలోనే మైనార్టీలకు ప్రాధాన్యం

**ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



గజ్వేల్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 7: పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం లభించిందని, గజ్వేల్‌లో మైనార్టీల అభ్యున్నతికి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కృషి చేశారని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఈద్గా వద్ద ఆయన ముస్లింలను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే మైనార్టీ సంక్షేమం కోసం రూ.20కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని, మదీనా మసీద్ షాపింగ్ కాంప్లెక్స్‌తో ప్రతి నెలా రూ.5లక్షల ఆదాయం వచ్చేలా చేసింది కేసీఆర్ అన్నారు. పేద ఆడబిడ్డల పెండ్లి కోసం షాదీఖాన నిర్మాణం కోసం రూ.5కోట్ల విలువైన భూమి ఇవ్వడంతో పాటు అత్యంత సుందరంగా షాదీఖానను నిర్మించి ఇచ్చామన్నారు. ముస్లిం, మైనార్టీలకు కేసీఆర్ పెద్దపీట వేశారని, నిరుపేద ఆడబిడ్డల కోసం షాదీముబారక్ పథకాన్ని అమలు చేసి ఆర్థికసాయం అందించారన్నారు. విదేశాల్లో చదువుకునే మైనార్టీ యువత కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేసి ఆర్థికసాయం అందించారన్నారు. పేదల కోసం మైనార్టీ బంధు అమలు చేశారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కాంగ్రెస్ మాత్రం ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటూ ఇప్పటి వరకు వారి సంక్షేమానికి రూపాయి ఇచ్చింది లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు విరాసత్‌అలీ, గుంటుక రాజు, మర్కంటి కనకయ్య, రవీందర్, చందు, స్వామిచారి, అజీజ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మొక్కలు నాటుతున్న హరితసేన సభ్యులు

వర్గల్, జూన్7: హరితసేన జిల్లా ఇన్‌చార్జి చెప్యాల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శనివారం వర్గల్ సరస్వతీ అమ్మవారి ఆలయం వద్ద సంస్థ సభ్యులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ నేషనల్ బోర్డు సభ్యులు సాగి భవాని, వర్ణిక,తేజస్విని,జస్మిత,విరేన్,నిరుపమ్,మహాలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి



నాగపురిలో విద్యుదాఘాతంతో మృతిచెందిన పాడి ఆవుతో రైతు తిరుపతి

చేర్యాల, జూన్ 7 : మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన కాట తిరుపతి అనే రైతుకు చెందిన రూ.90వేల విలువైన పాడి ఆవు శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది.ఈ ఘటనలో రైతు తిరుపతి ఆర్థికంగా నష్టపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు.వ్యవసాయబావి వద్ద పాడి ఆవు పశుగ్రాసం తింటున్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న వైర్లు తగలడంతో విద్యుదాఘాతానికి గురై చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు.రైతును సంబంధితశాఖ అధికారులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిరుపేద రెడ్డి విద్యార్థులకు చేయూత



నిరుపేద రెడ్డి విద్యార్థులను సన్మానిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

సిద్దిపేట,జూన్ 7: విద్యలో ప్రతిభ కనబర్చిన నిరుపేద రెడ్డి విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం(రంగధాంపల్లి) అండగా నిలుస్తుందని రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు వంగ తిరుమల్‌రెడ్డి, కూర మాణిక్యరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, నాగరాజురెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రెడ్డి విద్యార్థులను రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించి ఒక్కొక్కరికి రూ.5000 నగదు, జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా రెడ్డి ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేదరెడ్డి విద్యార్థులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



బేగంపేట పీఎస్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహులు

గజ్వేల్, జూన్ 7: పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తింపహించాలని, స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని గజ్వేల్ ఏసీపీ కె.నర్సింహులు సూచించారు. శనివారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి విధుల్లో ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజూ ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలన్నారు. గంజాయి,మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. కార్యాక్రమంలో ఎస్సై మహిపాల్‌రెడ్డి. ఏఎస్సై ప్రేమ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.


## సామూహిక కుంకుమ పూజ



సామూహిక కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

బెజ్జంకి, జూన్ 7: మండలంలోని ముత్తన్నపేట లో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా శనివారం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం యజ్ఞం, నవగ్రహ పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్



హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మిరుదొడ్డి: వెంకట్రావుపేటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



దుబ్బాక: ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు

- ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మతపెద్దలు ఖురాన్ సూక్తులు వినిపించారు. ముస్లింలు ఒకరికొకరూ ఈద్‌ముబారక్ చెప్పుకొన్నారు. వధించిన పొట్టేళ్ల మాంసాన్ని బంధువులకు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిద్దిపేట సీపీ అనురాధ బందోబస్తును పర్యవేక్షించారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ,జూన్ 7



సిద్దిపేట: ప్రార్థన చేస్తున్న చిన్నారి




చేర్యాల: చేర్యాలలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మద్దూరు(ధూళిమిట్ట): మద్దూరులో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సిద్దిపేట: ఇక్బాల్ మినార్ వద్ద పోలీసుల బందోబస్తు



కొమురవెల్లి: ఈద్‌ముబారక్ చెప్పుకొంటున్న చిన్నారులు



సిద్దిపేట: ఈద్గా మైదానంలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



వర్గల్: వేలూర్ ఈద్గావద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు

# తక్షణమే కేంద్రం ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలి

**వామపక్ష నాయకుల డిమాండ్**




సిద్దిపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నాయకులు

సిద్దిపేట, జూన్ 7: కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు..శనివారం ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని,మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో సీపీఐ,సీపీఎం,ఇతర వామపక్ష,ప్రజాఫ్రంట్,పౌర సంఘాలు,దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ప్రజాఫంట్ అధ్యక్షుడు సత్తయ్య, సీఎల్‌సీ నాయకుడు శ్రీనివాస్, దళిత సంఘాల నాయకుడు బీమ్‌సేన మాట్లాడుతూ 18 నెలలుగా భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు.ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్‌లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25 మందికి పైగా మృతిచెంది 15 రోజులు గడవక ముందే సీపీఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్‌ను హత్య చేశారన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని శాంతి చర్చల కోసం పదే పదే కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అడవి నుంచి ఆదివాసీలను ఖాళీ చేయించి,అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని విమర్శించారు. ఒకవైపు ఆదివాసీలను, మావోయిస్టు నాయకులను హత్య చేస్తున్న కేంద్రం మరో వైపు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల్లోని అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని విమర్శించారు. కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన మరుసటిరోజే 1000 హెక్టార్ల అటవీ భూమిని మైనింగ్ కోసం కార్పొరేట్ శక్తులకు కేటాయించారన్నారు. లక్షా 23 వేల చెట్లను కొట్టివేయడానికి అనుమతులు ఇచ్చారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్,అందె అశోక్,గజాభీమకర్ బన్సీలాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి,రాళ్లబండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్,సీపీఐ జిల్లా నాయకులు జేరిపోతుల జనార్దన్, చంద్రం,రామగళ్ల నరేశ్,మిట్టపల్లి సుధాకర్,బెక్కంటి సంపత్, కానుగుల రమణాకర్,సీపీఎం వెంకట్‌మావో, అమ్ముల బాల నర్సయ్య, దాసరి ప్రశాంత్, రవీంద్రాచారి,రంజిత్ రెడ్డి, అభిరామ్, పీవైఎల్ నాయకులు అనిల్, విజయ్ పాల్గొన్నారు.

## పుల్లూరు బండపై స్వాతి నక్షత్ర పూజలు



సిద్దిపేట కమాన్, జూన్ 7 : సిద్దిపేట మండలం పుల్లూరు బండ స్వయంభూలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర పూజలు శనివారం వైభవంగా జరిగాయి. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి శ్రీనివాసాచార్య, పొడిచేటి రామకృష్ణ, కలకుంట్ల వెంకట్, కలకుంట్ల నచికేత, సంపన్ ముడుంబై రుత్విక్, సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఉత్సవం ఘనంగా, సంప్రదాయ బద్ధంగా జరిగింది. స్వయంభూలక్ష్మీ నరసింహ స్వామికి నవకళశ అభిషేకం నిర్వహించారు.

## ఎల్లమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ఠ



బెజ్జంకి, జూన్ 7: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శనివారం నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

**SPOT ADMISSION FAIR**

సిద్దిపేటలో తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో, ఇంటర్ పూర్తి చేసుకొని బీటెక్ చదవాలనుకుంటున్న విద్యార్థుల కోసం దేశంలోని యూనివర్సిటీలు, కళాశాలలు ఒకే వేదికగా **సిద్దిపేటలో జూన్ 9, సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అతిథి బాంకెట్ హాల్,** న్యూ బస్టాండ్ పక్కన, హైదరాబాద్ రోడ్డు, సిద్దిపేటలో స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు, ప్రవేశం ఉచితం, మెరిట్ స్కాలర్‌షిప్ కలదు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలంగాణ విద్యాసమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కుమార్

# ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

**ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్**

సిద్దిపేట టౌన్, జూన్ 7 : ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని వచ్చే నెల 7న ఘనంగా నిర్వహిస్తామని ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణానికి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఎమ్మార్పీఎస్ సైన్యంలా తయారవు తుందన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి తిరుపతి, నాయకులు యాదగిరి, లత, పరశురాములు, మైసరాములు, ప్రేమలత, లక్ష్మణ్, శ్రీహరి, సింధు, భాస్కర్, రాజు, ఆంజనేయులు, మహేశ్, కిషన్, స్వామి, శాంతి కుమార్, చంద్రశేఖర్, రాంగరాజన్, రవీందర్, నవీన్, బాలయ్య, శివ పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



పాములపర్తిలో కనకదుర్గమ్మను దర్శించుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండాప్రకాశ్

**శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండాప్రకాశ్**

మర్కూక్,జూన్7: కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండాప్రకాశ్ ముదిరాజ్ అన్నారు.శనివారం మండలంలోని పాములపర్తిలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆయన్ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.అంతకుముందు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మ్యాకల చంద్రకళాకనకయ్య ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అచ్చంగారి భాస్కర్,మహేశ్ పాల్గొన్నారు.

# సర్కారు దవాఖాన భవనంలోకి మున్సిపల్ కార్యాలయం

- పట్టణ నడిబొడ్డున మున్సిపల్ కార్యాలయం ఉంటే మేలంటున్న ప్రజలు
- సంబంధితశాఖ అధికారులు చర్యలు ప్రారంభించాలని స్థానికుల డిమాండ్



చేర్యాల బీసీ హాస్టల్‌లో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయం

చేర్యాల, జూన్ 7: పట్టణానికి దూరంగా బీసీ వసృతి హాస్టల్ భవనంలో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయం పట్టణంలో ఉన్న చేర్యాల సర్కారు దవాఖాన భవనంలోకి మార్చితే బాగుంటుందని పట్టణ వాసులతో పాటు వివిధ పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో గతంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనంలో మున్సిపల్ కార్యాలయం కొనసాగేది. ఈ క్రమంలో పట్టణానికి వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ మంజూరు కావడంతో పంచాయతీ భవనంలో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయంతోపాటు పరిసరాల్లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల షాపులను అధికారులు తొలిగించి అక్కడ వెజ్, నాన్‌వెజ్ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కార్యాలయ భవనాన్ని గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బీసీ వసతిగృహంలోకి తరలించడంతో అక్కడి నుంచి కొన్నేళ్లుగా మున్సిపల్ ఉద్యోగులు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పట్టణానికి దూరంగా ఉండడంతో అటువైపు రవాణా సౌకర్యం లేక మున్సిపాలిటీలో పనులు ఉన్న ప్రజలు అక్కడి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణానికి దూరంగా ఉన్న కార్యాలయంలో విలువైన మున్సిపల్ ఫైల్స్‌ను జాగ్రత్త పర్చలేక అధికారులు, సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. చిన్నపాటి గాలివాన వచ్చినా కార్యాలయానికి సంబంధించిన విద్యుత్, ఫోన్ తదితర వసతులకు అసౌకర్యం కలుగుతున్నది. చేర్యాలలోని 30 పడకల దవాఖాన ప్రజలకు సరిపోవడం లేదని గ్రహించిన నాటి సర్కారు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలోని బీడీ కాలనీ వద్ద రూ.9కోట్లతో నూతన దవాఖాన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం నూతన దవాఖాన పనులు ముగింపు దశకు చేరుకున్న క్రమంలో చేర్యాల పట్టణ సెంటర్ పాయింట్‌లో ఉన్న సర్కారు దవాఖాన నూతన భవనంలోకి మారనుండడంతో ప్రభుత్వ దవాఖాన భవనం ఖాళీ కానుంది. సర్కారు దవాఖాన భవనం నూతన బిల్డింగ్‌లోకి మారనుండడంతో ఇదే సమయంలో బీసీ హాస్టల్‌లో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయాన్ని దవాఖాన భవనానికి మారిస్తే పట్టణ ప్రజలకు ఎంతో వసతి చేకూరుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సర్కారు దవాఖాన భవనం పట్టణంలోని అన్ని మున్సిపల్ వార్డులకు సమీపంలో ఉంటుందని, వెంటనే సంబంధితశాఖల అధికారులు మున్సిపాలిటీలోని 25వేల మంది ప్రజల మనోభావాలకు అనుగుణంగా చర్యలు ప్రారంభించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given that Sri. Tamizuddin Ahmed S/o Mohd Azizuddin Ahmed, R/o H.No. 12-2-790/158, Ayodhya Nagar, Mehadipatnam, Asif Nagar, Hyderabad-28, have agreed to sell the agricultural land in Sy.No 154/A, admeasuring Ac. 2-20 Guntas, situated at Madaram Village, Wargal Mandal, Siddipet District, to my client Smt. Teeneti Vijayalaxmi vide agreement dated 01-02-2025 and received large amount of advance sale consideration. All persons claiming an interest in the said property or any part thereof by way of sale, gift, lease, inheritance, exchange, mortgage, charge, lien, trust, possession, easement, attachment or otherwise howsoever are hereby required to make the same known to the undersigned at his office mentioned below, within 7 days from the date hereof, failing which said sale will be completed, without any reference to such claim and the same, if any, shall be considered as waived.

**Sd/- B.SRINIVAS**
Advocate,
H.No.13-222/2/4/A/1,
Toopran Village and Mandal,
Medak District.
Cell No. 9849662402.